# అభయాని

## (FIGHT FOR THE RIGHT)

ప్రియ సోదరులగు పాస్టరులారా:- మీరు పాఠములు మరల చూచుకొనేటందుకు వచ్చినందువలన దైవవాక్యము పునర్ విచారణచేసే ఒక తరుణ భాగ్యము మీకు కలిగినందుకు ఆనందించుచు దానిని సద్వినియోగపరచవలెనని మిమ్మును యేసు నామమున బ్రతిమాలుకొనుచున్నాను. మా షారోను సంస్తుతి సమాజముయొక్క బోధలు కొద్దిగనో, గొప్పగనో మీరు ఆలకించియున్నారు. అవి బైబిలులో ఉన్నప్పటికిని మన లూథరన్ మిషను (A.E.L.C.) సిద్ధాంతములలో లేవని చెప్పి కొందరు సంభాషణలలోను, వివాదములలోను, ప్రసంగ పీఠములలోను, మీటింగులలోను, పత్రికలలోను దోషారోపణచేయుచూ, దూషించుచూ, అవమానపరచుచున్నారు. ఇవి ఇదివరకు మీరు బోధించని బోధలగుటచేతను సంఘుస్తులమగు మేము బోధించుటచేతను, మీరు తృణీకరింపకుండవలెనని నా కోరిక.

వీరికి మాకంటె మహాఎక్కువ తెలుసునా? అని అనుకొనే స్వభావమునకును; మాకులేని వరములు వీరికెందుకు అని అనుకొనే స్వభావమునకును; వాకబుచేయుటకు ఒకరి దగ్గరకు వెళ్ళితే మా గౌరవమునకు లోపముగలుగును గనుక వారే రావలెను అనే స్వభావమునకును మీరు సందివ్వకండి. ఇస్తే మీ మనస్సాక్షి నిర్మలముగ ఉండదు. ఉండకపోతే సత్యము ఎప్పటికిని బోధపడదు. *మేము ప్రచురించిన ఈ బోధలు దేవుని వాక్యమునకు అనుకూలముగ ఉన్నవో లేవో; మనస్సాక్షికి అనుకూలముగ ఉన్నవో లేవో, దేవుడిచ్చిన సహజ జ్ఞానమునకు అనుకూలముగ ఉన్నవో*

లేవో బాగుగా పరీక్షించుట సంఘాధ్యక్షులైన మీవిధి యైయున్నది. అది మాత్రమే కాకుండ మీరందరు ఏకీభవించి దేవుని సన్నిధిలో మోకాళ్ళూని ఓ ప్రభువా! ఈ బైలుదేరిన బోధల విషయములో మేమేమి చేయవలెనో మాకు చూపించుమని జవాబు వచ్చేవరకును, మహా విధేయతతో వేడుకొనుటకై ప్రత్యేక ప్రార్థన ఏర్పాటు చేసుకొని ప్రార్థించవలెనని నా మనవియైయున్నది. నేను సాత్వీశయము చేతగాని, స్వప్రయోజనము నిమిత్తముగాని, ఎదురించే స్వభావముతోగాని ఈ బోధలు బోధించుచున్నానేమో అనే అనుమానము మీకుంటే అదియు మీరు ప్రభువు నడగండి. మీరు మా సమాజములోని కొందరి చర్యలను గురించి విన్న దుర్వార్తలనుబట్టి ఈ బైబిలు బోధలు కొట్టివేయని ధర్మజ్ఞానులై యుండవలెనని నా ప్రార్థనయైయున్నది. క్రైస్తవ బోధకులలో కొందరు బాగుగాలేరని చెప్పి, అన్యులు క్రైస్తవ మతములోనికి రాకుంటే, 'అవునవును రావద్దు' అని మనమందుమా? క్రీస్తుమతము క్రీస్తునుబట్టి ఉన్నదా? క్రైస్తవులనుబట్టి యున్నదా? అని ప్రశ్నవేతుముగదా? గనుక మొదట మీరు ఈ బోధ విషయములలో వాక్యపరిశీలన చేయండి, అప్పుడు మీరు ప్రవర్తన దిద్దుబాటు చేయగలరు. వాక్య పరిశీలన చేయుటకు ఇష్టపడని అనంగీకార ప్రవర్తననేగాని మీలో ఉంటే ఇతరుల ప్రవర్తనను మీరు దిద్దనేలేరు. సంఘాధికారులమైన మమ్ము నడగకుండ వీరిట్టి బోధలు ప్రచురము చేస్తున్నారనే కక్ష మీలోకి రాకుండ చేసికొనండి. సమాజకులయొద్దకు మీరువెళ్లి సంగతి, సందర్భములు తెలిసికొని; చెప్పవలసిన హితోపదేశములు చెప్పి, మీకర్తవ్యము నెరవేర్చుకొన్నంత మాత్రమున మీ ఉద్యోగమునకు పరాభవము

రాదుగాని ఘనతేగాని తప్పు బోధచేసేవారుంటే 'ఇదిగో తప్పు బోధిస్తున్నాను, పాస్టరులారా రండి అని వారంతట వారే అనరు. పాస్టర్లే వారియొద్దకు వెళ్లి, బాగుగా విని ఇది తప్పు, ఇది ఒప్పు అని చెప్పవలెను. ఇది వారి ఉద్యోగ ధర్మములలో ఒకటి.

మత్తయి 18:15-17లో అధ్యాయములలో ప్రభువు చెప్పిన విచారణ క్రమము ఉదహరించుచున్నాను. 1) "తప్పుచేసిన సహోదరుని యొద్దకు నీవు వెళ్ళవలెను" (అతడురాడు). 2) "నీవు ఒంటరిగా అతని గద్దించుము" (నన్ను గద్దించండి అయ్యా! అని అతడు బ్రతిమాలడు). 3) "అతడు వినకపోతే, ఒకరిని ఇద్దరిని వెంటబెట్టుకొని వెళ్ళుము" (ఇక్కడకు కూడ నీవే వెళ్ళుము! అతడురాడు). 4) "అతడు వినకపోతే సంఘమునకు తెలియచెప్పుము" (ఇక్కడకూడ సంఘమే వెళ్లవలెను. అతడురాడు) 5) "సంఘముయొక్క మాట వినకపోతే అతనిని అన్యునిగ ఎంచుము" (అనగా వెలివేయుము) వెలియవేబడిన తర్వాత అతడు నీదృష్టికి అన్యుడే గనుక నీవు అన్యులయొద్దకు వెళ్లి మత్తయి. 28:19,20; మార్కు. 16:15 ప్రకారము ఎలాగు సువార్త ప్రకటిస్తున్నావో, అలాగే అతనియొద్దకు కూడ వెళ్లి సువార్త ప్రకటించుము. ఇక్కడకూడ నీవే వెళ్ళుము అనే సంగతి ఇమిడి యున్నది. ప్రభువు నేర్పిన ఈ పద్ధతి ననుసరించని వారు ఎటువంటి క్రైస్తవులో! ఈ పద్ధతిలేని సంఘము ఎలాంటి సంఘమో! సత్యము కొరకు వెలివేయబడుట అవమానముకాదు. డా॥ మార్టిన్ లూథర్ డి.డి. గారు వెలివేయబడెను. తుదకు ఆయన అనుచరులు ఒక పెద్ద సంఘమైనారుగదా?

మన మిషను గ్రామములోనికి సెవెంత్‌డే వారు వచ్చి సంఘమును స్థాపిస్తూ ఉంటే, ఓ పాదిరిగారూ! మీరు వెళ్ళి వారితో

మాట్లాడవలెనా? వారు మీవద్దకు వచ్చేవరకు మీరు కూర్చుండవలెనా? మీరైతే ఏమిచేస్తారు? (మందలోనికి తోడేలు వస్తే గొల్లవాడు తోడేలు దగ్గరకు వెళ్ళవలెనా? తోడేలు గొల్లవాని దగ్గరకు రావలెనా?) వారు రావలెనని కోరుదువేమో? వారు రావడమునకు వారికేమి అవసరము? వారిని చెడబడ తిడితే వారు మన దగ్గరకు వస్తారా? తిట్టినందుకు కేసు వేస్తారు గానిరారు. మీరు సమాజములయొద్దకు వెళ్ళి కనుగొన్నందువల్ల మీకు అమర్యాద రాదు గాని వారు చాల సంతోషిస్తారు. మీరు హిల్ దొరగారు వ్రాసినవి ప్రచురించితిరిగదా! ఆయన కొన్నాళ్లు మీటింగులకు హాజరైన పిదప ఆ సంగతులు వ్రాసియున్నారు. ఆ కూటములకు వెళ్లుట నాకు నామోషీ ఆయన అని అనుకున్నాడా? నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించవలెనన్ని శత్రువులను ప్రేమించవలెననియు, బైబిలులో వ్రాయబడియున్నది. దీని ప్రకారము మీరు చేయవద్దా? మీదృష్టిలో సమాజకులు అబద్ధ బోధకులును, శత్రువులును, పొరుగువారును అయియున్నారు గనుక వారిని క్షమించండి, ప్రేమించండి, దీవించండి, వారికి మేలు చేయండి, వారికొరకు ప్రార్థించండి (మత్తయి. 5:44; లూకా. 6:35).

# ఏడు సిద్ధాంతములు

## (ఆంధ్ర క్రైస్తవులకొక విజ్ఞాపనము)

**1. పరిశుద్ధాత్మ బాప్తిస్మము:-** క్రైస్తవ బాప్తిస్మము తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలను త్రియేక దేవుని నామమున వాక్య సేవకులిచ్చు బాప్తిస్మము. అయితే పరిశుద్ధాత్మ బాప్తిస్మము, పరిశుద్ధాత్మను కుమ్మరించుచు, విశ్వాసులకు క్రీస్తుప్రభువిచ్చు బాప్తిస్మమై యున్నది (కార్య. 1:5; 2:23). నీళ్ళతో ఇచ్చిన బాప్తిస్మము పొందిన క్రైస్తవులు

కూడ పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందవలసివచ్చెను (కార్య. 8:14-17). ఇది అందరకును ఉద్దేశింపబడినట్లు కార్య. 2:39 వల్ల తెలియుచున్నది. క్రైస్తవ బాప్తిస్మము పొందకముందే అన్యులు కొందరు ఇది పొందినట్టును, భాషలతో మాట్లాడినట్టును (కార్య. 10:44-48)లో నున్నది. మనమును అపోస్తలులవలె పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించిన యెడల పొందగలము. రక్షణపొందిన వారలారా! మీ రక్షణజీవనమును, ప్రభువును గురించి మీరిచ్చుచున్న సాక్ష్యమును మరింత వృద్ధియగునట్లు; పరిశుద్ధాత్మ బాప్తిస్మముగూడ పొందుట అవసరమైయున్నది.

**2. భాషావరము:-** దీనిని గురించి 1కొరింథి. 14వ అధ్యాయములో ఎంతో వివరముగానున్నది. నేడును దేవుడు కొందరికి ఈ వరమిస్తే ఎవరు అడ్డుపెట్టగలరు? 'అందరును భాషలతో మాటలాడ కోరుచున్నాను అని పౌలు వ్రాయుచున్నాడు. నమ్మువారు క్రొత్త భాషలతో మాటలాడుదురని మార్కు. 16:17లో ఉన్నది.

**3. (1) దర్శనవరము:-** పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గురించియున్న యోవేలు గ్రంథము 2వ అధ్యాయములో ఈ వరముకూడ గలదు. ప్రవక్తలకు దర్శనమిచ్చిన దేవుడు మనకును దర్శనమిచ్చును. అప్పుడు తాను దర్శనమిచ్చిన వాక్యముయొక్క నిజార్థము మరింతతేటగా తెలియగలదు.

**(2) స్వప్నవరము:-** *ఇది దర్శనవరము వంటిదే, నేడును దేవుడు స్వప్నములలో తన చిత్తమును బయలుపరచును (యోవేలు 2అ॥ము).*

**4. దైవిక స్వస్థత:-** ఔషధములు లేకుండ మన విశ్వాస ప్రార్థనవల్లనే, నేడును ప్రభువు వ్యాధులను బాగుచేయును (మార్కు. 16:18, నిర్గమ. 15:26, మత్త. 8:17, యాకోబు 5:13-16). అయినను మందులను వాడువారిని తుంచనాడగూడదు. ఔషదములు నిషేదములుకావు.

**5. దయ్యములను వెళ్ళగొట్టువరము:-** విశ్వాసులకు ఇయ్యబడిన వరములలో ఇది మరియొకటి. యేసు నామ ఉచ్చారణ వలననే ఇది జరుగును (మార్కు. 9:29).

**6. ప్రభువు రాకడకాల సామీప్యము:-** జరుగవలసిన గురుతులైన వెంటనే ప్రభువు విశ్వాసుల గుంపును తీసికొని వెళ్ళుటకై వచ్చునని మనము గ్రహించుచున్నాము. యూదులిప్పుడు యెరూషలేమునకు వెళ్ళుచున్నారు. ఇదియొక చివరి గుర్తు. ఇది రాకడ సమీపకాలమని మాత్రమే చెప్పగలముగాని, ప్రభువు ఫలాని తారీఖున వచ్చునని నిర్ణయింపలేము.

**7. కనిపెట్టుట:-** ప్రార్థనలో దేవుని సన్నిధానమందు కనిపెట్టువాడుక గలదు. ఉదయమున పనులు ప్రారంభింపక ముందే ఒక గంట దైవసన్నిధిలో కనిపెట్టుట చాల అవసరము గనుక నేను ప్రతి ఉదయము పనులు ప్రారంభము కాకముందే ఒక గంట తప్పక కనిపెట్టుదునని మన మనస్సులో తీర్మానము చేసికొనవలయును. ఒకవేళ ఆ తీర్మాన ప్రకారముగా ఉదయమున సమయము లేనియెడల దినములో ఏదో ఒక గంట సమయము ఏర్పాటు చేసికొనుట మంచిది. బైబిలు చదువుట, కీర్తనలు పాడుట,

ప్రార్ధనలు చేసికొనుట ఈ మొదలైనవి కనిపెట్టు సమయములో చేర్చక, వేరు సమయములలో వాటిని ఏర్పాటు చేసికొని కనిపెట్టు సమయములో కేవలము కనిపెట్టవలయును. మన బ్రతుకులో చేసికొన్న తీర్మానములలో ఇది మహా ముఖ్యమగు **తీర్మానముగా ఉండవలయును. అనుదినము విధాయకముగ ఆచరించునదై యుండవలెను. దినములో ఏది తప్పినను ఇది మాత్రము తప్పరాదు.** మనుష్యుల దగ్గర ఏదైన ఒక అవసరమైన వస్తువు అడుగవెళ్ళునప్పుడు అడిగిన పిదప వారు ఇచ్చువరకు లేదా ఏదోయొక జవాబు చెప్పువరకు కనిపెట్టుకొని యుందుము గదా! మనుష్యుల దగ్గర కనిపెట్టుట అవసరమైతే, దేవుని దగ్గర కనిపెట్టుట మరెంత అవసరమో ఆలోచించుడి. మనము మనో నిదానము కలిగి, మన తలంపులు వేటిమీదకును పోనియ్యక, ప్రభువు వైపుననే ఉంచి, ప్రభువును తలంచుకొనుచు, ఆయన సన్నిధిలో మౌనముగా కనిపెట్టిన యెడల, ఆయన మహిమగల కిరణములు మన శరీరాత్మలమీద పడును. అప్పుడు ఆత్మలోనున్న కళంకము కరిగిపోవును, చీకటి పారిపోవును. పాపములను, సాతానును జయించుటకు నూతన బలము వచ్చును. ఈలాగు అనుదినము చేస్తే నూతనబలము పొందగలము. హృదయము పవిత్రముగా నుండును. దీనిని గురించి బైబిలులో అనేకమగు వాక్యములున్నవి. మేము బోధించు బోధలలో ముఖ్యమగు విషయమిదియే. ప్రతిదియు దేవునిని అడుగుట, ఆయన ఏమి చెప్పునో అని కనిపెట్టుట, ప్రభువు చెప్పునది వినుట; ఆ ప్రకారముగ నెరవేర్చుట,

మా ముఖ్యఉద్దేశమును, మా అవలంబానుభవమైయున్నది. "ఆయన మీతో చెప్పునది చేయుడి" యోహాను. 2:5 అను వాక్య ప్రకారము కనిపెట్టుటలో నున్నవారికి ప్రభువు చెప్పును. అట్టి వారితోనే ప్రభువు మాట్లాడును. అపోస్తలుల అనుభవములో ఇది ఉన్నట్లు కార్యముల గ్రంథములో మనము చూడగలము.

ముగింపు:- దేవుడిచ్చు వరములు ఈ కాలమునకు కాదనియు, లిఖిత వాక్యమున్నందున అవి ఇప్పుడు అవసరము లేదనియు కొట్టివేయుట మనకు హాని, పురాతన సంఘములందు వాడుకలో లేని ఈ సంగతులను గూర్చి చాలా దూరమాలోచించి, దేవుని నడుగనిదే సత్యాసత్యములు తీర్మానించవద్దు. మీరు ఆలోచించుటకును; ఇవి సత్యమని తోచినయెడల మీ సంఘములో ప్రవేశపెట్టుడి అని మేము చెప్పుటకును ఈ పుస్తకమును ప్రచురించుచున్నాము. మేమీ సంగతులు బోధించుచుండగ అనేకులివి తప్పు సిద్ధాంతములని దూషించు చున్నారు.

ఈ ఏడు సిద్ధాంతముల విషయమై మరియొక గ్రంథము వ్రాసెదము. ముందే ఆ వివరము తెలుసుకొనగోరువారు నాకు వ్రాయవచ్చును. ఇదియును, ఈ 7 అంశములనుగూర్చి బైబిలులోనున్న వాక్యములన్నియును చదివి తండ్రిని వేడుకొన్న యెడల మీకు సత్యము బైలుపడకమానదు. మీలోనున్న పరిశు ద్ధాత్మ మీకు తోడ్పడునుగాక!

ఇట్లు మీ సోదరుడు

**కె. విజయరత్నము**

**"వినదగు నెవ్వరుచెప్పిన**
**వినినంతనె వేగపడక వివరింపదగున్**
**కనికల్ల నిజము తెలిసిన**
**మనుజుడెపో నీతిపరుడు మహిలోసుమతీ"**

ఎవరేది చెప్పినను అది మంచిదైనను, చెడ్డదైనను మొదట వినవలెను అని.

పై పద్యములో కనబడుచున్నది. పూర్తిగా వినకముందు ఇది మంచిది కాదనరాదు. ఏ మతబోధయైనను మొదట వినవలసినదే. విన్న తర్వాత పరీక్షింపవలెను. మంచిదని తోచినచో అవలంభింపవలెను 1థెస్స. 5:21. మా బోధలను గురించి తప్పుడు ఊహలు కలిగియుండుట; కల్లనాకథలాలకించుట; లేనిపోని వదంతులు వ్యాపింపచేయుట; వ్యాఖ్యానము అవసరము లేనంత స్పష్టముగా సత్యమును బైలుపరచే దైవవాక్యమును, సిద్ధాంతములలో లేదనే వంకమీద ఎదిరించుట; బైబిలు పండితులు బోధించలేదనే మిషమీద తుంచనాడుట; ఈ బోధలు పూర్వకాల ప్రజలకేగాని నేటికాల ప్రజలకుకాదు అనే సాకు మీద వదలిపెట్టుట; కడవరి దినములలో అబద్ధ ప్రవక్తలువచ్చి దుర్బోధలు చేయుదురు గనుక వారే వీరు అని అపార్ధము చేసికొనుట; పిశాచికూడ బైబిలు వాక్యములు ఎత్తి చూపించును అని చెప్పుకొనే మాట సమయము సందర్భము లేకుండ పలుకుట; పూర్వకాలమందు సంఘములో కొందరు లేచి విపరీతమైన బోధలుచేసి మతశాఖలేర్పరచినప్పటికిని అవి కాలక్రమమున అంతరించిపోయినవి అనే సంఘచరిత్ర వృత్తాంతమును పేర్కొనుట;

అట్టి తలంపులు సత్యము అవలంభింపకోరువారికి శుభము కాదు. మరియు ఇట్టి మాటలు అనువారు బైబిలులోని సత్యముయొక్క విలువను తగ్గించేటందుకు అందురు. మరియు తెలియని వారిలో సందేహములు పుట్టింతురు, వచ్చేవారిని ఆటంకపెట్టుదురు.

పిశాచివల్ల జరిగే పనియు, క్రీస్తువల్ల జరిగే పనియు, తెలిసికోవడము సహజజ్ఞానానికిన్నీ విశ్వాసికిన్నీ కష్టమైయుండును. గనుక మన మిషనులోని క్రైస్తవులకు ఈ సిద్ధాంతములు తెలిపేటందుకు మేము చేసిన బాహాటమైన ప్రయత్నములు మన మిషనుకు సత్యము తెలుసుకొనేటందుకై మంచి తరుణములైయున్నవి. అవి ఏవనగా:

(1) 1934 సం॥ము పెద్దాపురము దేవాలయమందు పెంతెకొస్తు పండుగ కాలమందు రెవ. వి. జోనాతానుగారి ఏర్పాటు ప్రకారము యం. దేవదాసు అయ్యగారు పది దినములు కూటములు పెట్టి, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గురించి వివరించిరి. అచ్చట అందరు మొదటగా ధవళ వస్త్రధారులై పెంతెకొస్తు పండుగను ఆచరించిరి.

(2) 1935 సం॥ము రాజమండ్రి సెయింటు పౌలు దేవాలయమందు రెవ. ఇ. ప్రకాశముగారి ఏర్పాటు ప్రకారము పెంతెకొస్తు కాలమందు యం. దేవదాసు అయ్యగారు పది దినములు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గురించి విపులముగా వివరించియున్నారు. ఆ పది దినముల ఉపదేశములు విన్న తదనంతరము అంగీకార మనస్సుతో మా రాజమండ్రిలోని క్రైస్తవులందరును ప్రథమ పెంతెకొస్తు పండుగ నాచరించి యున్నారు.

(3) 1936 సం॥ము ధవళేశ్వరము దేవాలయములో రెవ. పి. సి. యోసేపుగారి ఏర్పాటు ప్రకారము పెంతెకొస్తు కాలమందు యం. దేవదాసు అయ్యగారు మరింత వివరముగా పరిశుద్ధాత్మ కుమ్మరింపును గురించి ప్రసంగించిరి. ఆ సంఘస్తులు బహు సంతోషముతో పెంతెకొస్తు పండుగను ఆ సంవత్సరము ప్రథమముగా నాచరించిరి.

(4) 1937 సం॥ము ఆ ఊరిలోనే, ఆ దేవాలయమందే రెవ. యస్. జీవరత్నముగారి ఏర్పాటు ప్రకారము యం. దేవదాసు అయ్యగారు అపో॥కార్య॥ 2 అధ్యాయములో నున్న పెంతెకొస్తు పండుగ కథను గురించి ప్రసంగించిరి. ఆ సంవత్సరములో ఆ సంఘస్థులు పెంతెకొస్తు పండుగ నాచరించియున్నారు.

(5) 1936 సం॥ము గుంటూరు పరి. మత్తయి దేవాలయమందు పెంతెకొస్తు కాలమందు పది దినములు రెవ. వి. సత్యానందంగారి యొక్కయు, ఆ సంఘ పంచాయితీ యొక్కయు ఏర్పాటు ప్రకారము నేను మారుమనస్సును గూర్చియు, ముఖ్యముగా పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చియు, పరిశుద్ధాత్మ వరములను గూర్చియు, రెండవ రాకడను గూర్చియు ప్రసంగించి, వారు వేయు ప్రశ్నలన్నిటికిని జవాబులివ్వగా విన్న వారంగీకరించినందున ఒక దినము దేవాలయమందు ఆత్మ కుమ్మరింపుకొరకు ఉపవాసప్రార్థన పెట్టగా కొందరు అట్టి సమయమందు ఆత్మ బాప్తిస్మము పొందినట్టును; ఆ పెంతెకొస్తు కాలమున మన వారి మధ్యను, టౌన్‌హాలులో హిందువుల మధ్యను జరిగిన సేవనుగూర్చి సద్విషయములనే నా మొదటి పుస్తకములో వ్రాసిన సంగతి మీరెరిగినదే. గుంటూరు సంఘస్థులందరు

అంగీకరించి ప్రథమముగా ఆ సంవత్సరమే పెంతెకొస్తు పండుగను అలంకాలములతోను, వీధులలో తిరుగుచు, పాటలు పాడుటతోను, సువార్త ప్రకటించుటతోను, క్రిస్మస్ పండుగ వంటి ఆనందముతో ఆచరించిరని నిస్సందేహముగా చెప్పుచున్నాను.

(6) 1936 సం॥లో నేను త్రివిధ విజ్ఞాపనమనే పత్రిక వేసి సంఘాధ్యక్షులకును, సంఘస్తులకును పంపితిని.

(7) 1936 సం॥ము అక్టోబరులో మన ఏ.ఇ.యల్.సి. రాజమండ్రిలో సమావేశమైన సందర్భమున అప్పటి ప్రెసిడెంటు గారగు ఇ. న్యూధార్ఫర్ దొరగారికి నేను స్వయముగా ఈ విషయములను గూర్చి ఉత్తరము వ్రాసితిని.

(8) ఆ సమయమందే మా సమాజకులును, ఏ.ఇ.యల్.సి డెలిగేట్లను అగు ముగ్గురు ఈ బోధల విషయమై బోధించువారిని పిలిచి అడగవలెననియు, అడగకుండ ఎట్టి తీర్మానము చేయరాదనియు, బోధించువారు ప్రశ్నలడిగితే చెప్పుటకు సిద్ధముగానున్నారనియు, అప్పటి ప్రసిడెంటుగారగు ఇ. న్యూధార్ఫర్‌గారికి వ్రాసిరి. జవాబురానందున అచ్చువేసి అందరకును పంచిరి.

(9) ఆ సమావేశకాలమందు మీరు ఆలోచింపవలసినది కూటములను గురించికాదు. 'పరిశుద్ధాత్మ బాప్తిస్మము బైబిలులో ఉన్నదా? లేదా?' అని ఆలోచించి, మీ అభిప్రాయము నాకు తెలియజేయుమని ఒక పత్రిక వ్రాసి అచ్చువేసి, ప్రతినిధులకు అందింపజేసితిని.

(10) 1936 సం॥ము అక్టోబర్ 18వ తేదీని "సద్విషయములు" అనేపేరుతో ఒక పుస్తకము వ్రాసి అచ్చువేసి

ఏ.ఇ.యల్.సి. ప్రతినిధులందరకును నేను పంచిపెట్టించిన సంగతి ఇప్పటివరకు మీకు జ్ఞాపకమున్నది.

(11) 1936 సం॥ము నవంబరులో మన సంఘ పంచాంగము ప్రకారముగా అడ్వెంటుకాలమందు రెండవ రాకడను గురించి 'ద్వితీయాగమనము' అనుపేరుతో ఒక పుస్తకము అచ్చువేసి, పాస్టరులకును, మిషనెరీలకును మాత్రమేకాక క్రైస్తవులందరకును అందింపచేసితిని.

(12) 1936 సం॥ము డిసెంబరులో రాజమండ్రి వీరభద్రాపురమందు మా ప్రార్థన కూటములయొక్క సమావేశము (కన్వెన్షన్) నాల్గు దినములు పెట్టి ఆ సమయమందు మేము బోధించు ముఖ్య సిద్ధాంతములు బోధించుచుండగా, అట్టి బహిరంగ కూటములలోనికి రాజమండ్రిలోనున్న రెవ. ఏ.సి. కిన్సింగర్‌గారును, లూథరుగిరి వేదాంత పాఠశాల ఉపాధ్యాయులగు రెవ. పి. పరదేశిగారును, రెవ. పి.బి. పౌలుగారును మిగత విద్యార్థులును వచ్చి విని, నోట్సు వ్రాసికొని వెళ్ళిరి. ఎఫ్. సిగ్నేర్, జె. యస్. థామస్ మిస్సమ్మలుకూడ ఒక రాత్రి మీటింగునకు వచ్చిరి. వేగు చూడడమునకు ఎంతమంది వచ్చినను, పిలవనిదే వచ్చినను; సత్యమునుగాక మరేమి చూడగలరు? ఇదియు బాహాటముగా చేసినాము అనే సంగతి మీకందరును ఇందు మూలముగా తెలియజేయుచున్నాను.

(13) 1937 సం॥ము జూన్‌లో 'విమలాత్మ ప్రోక్షణము' అను పుస్తకమును ప్రచురించియున్నాము. దానిలో మోటు ప్రశ్నలకు జవాబులున్నవి. మా బోధలు కొందరు ఖండిస్తున్నారు. గనుక వారి ఖండనలకు మేము జవాబులు వ్రాసియున్నాము.

ఇదియు మిషనెరీలకును, మొత్తముమీద పాస్టరులకును పోస్టు ద్వారాను, మనుష్యులద్వారాను పంపియున్నాము.

(14) ఈ ఏడు సిద్ధాంతములు ఆలోచింపుడనియు, మన లూథరన్ సిద్ధాంతములలో కలుపుటకు అమెరికన్ బోర్డువారికిని తెలియజేయుడనియు, ప్రస్తుతము ఏ.ఇ.యల్.సి. ప్రెసిడెంటు గారగు డాక్టర్ స్ట్రాక్ దొరగారికి మనవి చేయుచు ఈ మధ్యనే ఒక ఉత్తరమును వ్రాసియున్నాను.

(15) లూథరగిరి వేదాంత పాఠశాలలో తర్ఫీదు అగువారిని; పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందువరకు పనులలోనికి పంపకూడదని ప్రిన్స్‌పాల్‌గారికి, డాక్టర్. ఇ. న్యూధార్ఫర్‌గారికి మనవి చేయుచు ఈ మధ్యనే ఒక ఉత్తరము వ్రాసితిని.

(16) 'అభయాని' అనే ఈ పుస్తకముకూడ ఒక మంచి తరుణమైయున్నది. ఇన్ని తరుణములు కలిగియుండియు అంగీకరించకుండుట ఎవరిది లోపము?

ఈ బోధలు చాల ఆలోచించి, మేము మొదట అభ్యాసము చేసి, అనుభవించి, ఆ తరువాత ఇన్ని తరుణములద్వారా మీకు తెలియపరచియున్నాము. ఆ తరువాత మీ ఇష్టము. ఈ బోధలు సరియైనవో కావో అని మా ఐదు పుస్తకములు చదువకముందును, విచారణ చేయకముందును, దేవునిని అడుగకముందును, అడిగిన తర్వాత తెలిసికొనకముందును, ఈ సమాజములో వారిని ఉద్యోగములనుండి తొలగించుదుమనియు, సంఘములోనుండి వెలివేయుదుమనియు, మీరు మమ్ములను బెదిరించడము అన్యులైన శత్రువులయొక్క ధర్మముగా కన్పిస్తున్నది. గాని క్రైస్తవులైన విశ్వాసుల యొక్క ధర్మముగా కనిపించుటలేదు. ఒకవేళ మీరు వెలివేస్తే

మమ్ము్మను మిషనులో నుండి వెలివేయుగలరుగాని క్రీస్తు సంఘములోనుండి వెలివేయలేరు గదా! మిషను మిషనే. సంఘము సంఘంవే. మీరు ఈ బోధలను అంగీకరించినా, అంగీకరించకపోయినా అనేకమందికి మేము ఈ సత్యములను బైలుపరచి యున్నామను సంతోషము మాకు గలదు.

" ఈ సంగతులను సహోదరులకు వివరించినయెడల నీవు అనుసరించుచు వచ్చిన విశ్వాస సుబోధ సంబంధమైన వాక్యములచేత పెంపారుచు, క్రీస్తుయేసుకు మంచి పరిచారకుడవై యుందువు" 1తిమోతి. 4:6 ఈ వాక్యముననుసరించి మేము చేసియున్నాము.

క్రీస్తుమత సత్యముల పరీక్షకాలమందు, ప్రారంభము నుండి సత్యమును ఎదిరించినవారు సంఘనాయకులే. ఏలాగనగా, ప్రభువు కాలములో అదివరకున్న బోధకును, క్రీస్తుప్రభువు చేసిన బోధకును తేడా కనిపించగానే శాస్త్రులును, పరిసయ్యులును ఎదిరించడము మొదలుపెట్టిరి. పరిశీలించినయెడల ఆ కాలమందే వారికి సత్యము బైలుపడియుండును. మత్తయి. 23వ అధ్యాయమంతటిలో క్రీస్తుప్రభువు మత బోధకులనే గద్దించి యున్నారు. అపోస్తలుల కాలములో సంఘనాయకులే సువార్త నెదిరించి యున్నారు. అప్పుడు అపోస్తలులు 'దేవునిమాట వినుటకంటె మీ మాట వినుట దేవునిదృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి' అని పలికిరి. లూథరు కాలములోకూడ సంఘనాయకులే ఎదురు తిరిగి యున్నారు. నేడుకూడ ఇట్టి చరిత్రయే జరుగుచున్నది. 'నాయకులు విసర్జించుచున్నారు' అనే విచారము మాకున్నప్పటికిని, సత్యమును బైలుపరచినామనే ఆదరణ మాకు

కలదు. మీలాటివారు మా బోధలు విన్న తరువాత, ఈ బోధలు నడిపే మా పద్ధతి మీకు నచ్చకపోతే, ఇంతకంటె ఉత్కృష్టమైన సలహాలు, పద్ధతులు మాకు చెప్పవలెనుగాని పగతీర్చుకొనే దూషణలు పలుకుట మీకే మాత్రమును క్షేమముకాదు.

ఈ మా వ్రాతలు సత్యము నెదిరించువారికేగాని అందురకును సంబంధించవు. ముఖాముఖిగా మాట్లాడుటకు వీలు కలిగినయెడల ఇంతకంటె వివరముగా చెప్పగలము.

అధికారులైన మిషనెరీలలారా! మన మిషనులో ఈ బోధలు విన్నటువంటివారిలో అనేకమంది పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందవలెననెడి ఆసక్తి కలిగియున్నారు. గాని మిషనెరీలగు మీకు భయపడి ఎదుటికి రాలేకపోవుచున్నారని నేను నిశ్చయము చెప్పగలను. 'అయ్యా! బాగుగానేయున్నవిగాని మిషనెరీలకు ఇష్టములేదు గనుక ఊరుకొనవలసివచ్చింది అని ఒక పాదిరిగారన్నమాట, అనేకమంది విషయములోకూడ నిజమే అయియున్నది' గనుక వాక్య సేవకులారా! మీరు ఆసక్తిపరులకు అడ్డముగా ఉండకండి.

"అయ్యో! వేషధారులైన శాస్త్రులారా! పరిసయ్యులారా! మీరు మనుష్యుల ఎదుట పరలోకరాజ్యమును మూయుదురు. మీరందులో ప్రవేశింపరు. ప్రవేశించువారిని ప్రవేశింపనియ్యరు" అని మత్తయి 23:13-14లో ప్రభువు మతబోధకులను గురించి చెప్పిన వాక్యములు మీకు ఏమాత్రమును సంబంధించకుండ ఉండేటట్లు జాగ్రత్త పడుడని నా మనవియైయున్నది. మరియు ఆయనను అరాధించువారు ఆత్మతోను, సత్యముతోను, ఆరాధింపవలసియున్నదిగదా! గనుక మన ఆరాధనలు వట్టి

ఆచారములతోగాని, నామకార్ధమైన చర్యలతోగాని ఉండకూడదు. ఇవి లేకుండ చూచుకొనవలయును. ఒకరిలోనున్న లోపములు ఎత్తి చూపించి, ఖండించి, గద్దించకుండ, పైపై బోధలు చేస్తున్నారని మమ్ములను కొందరు నిందించు చున్నారు. అట్టివారు మా కూటములకు వచ్చి బోధలు వింటే నిజము తెలిసికొందురు. మేము సంఘస్తులము, వారు మిషనెరీలును, పాస్టరులును, సంఘనాయకులై యున్నారు. వారిలోని లోపములు మాకు కనబడినప్పుడు మేమెత్తి చూపిస్తే, వారికి ఎంతో కోపము వచ్చునుగదా! మేము మా వ్రాతలో అట్టి లోపములను చూపిస్తుయున్నాము. అందుచేతవారు ఆనందింపవలసినది గాని పగబట్టుచున్నారు. ఒక దృష్టాంతరమేమిటంటే 'అవునవును, పరిశుద్ధాత్మను గురించి మాత్రమేకాక, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మమును గురించికూడ బోధించడము బైబిలు ప్రకారము మన విధియైయున్నదని' తెలిసికొని, బోధకులందరును సంతోషముతో బోధిస్తే ఎంత బాగుండును.

ఫలానివారు క్రొత్త బోధ ప్రవేశపెట్టి అందరిని చెడగొట్టు చున్నారని కొందరు ఆలోచనలేకుండ మాట్లాడుచున్నారు. ఇదే మాత్రమును న్యాయము కానేకాదు. ఒక మంచి బోధ ప్రవేశపెట్టుట హానియైతే, మేలుచేసే అట్టి మంచి బోధ దాచియుంచి, బైలుపరచువారిని ఆటంకపరచుట అంతకంటె హానియై యున్నది. ఇది చదువరు లెల్లరును గుర్తించవలెనని నా కోరికయైయున్నది.

మిషను ఉద్యోగస్తులారా! ఈ క్రొత్త బోధనుచూచి బెదిరిపోవద్దు, చెదరిపోవద్దు, అదరిపోవద్దు, సందేహింపవద్దు. బైబిలులో దీనినిగురించి మర్మముగాలేదుగాని, స్పష్టముగానే

యున్నది. గనుక ఈ బోధ ఇదివరకెవరూ బోధించని బోధ అని అశ్రద్ధచేయవద్దు. దేవుని వాక్య ప్రకారము ప్రవర్తింపనియెడల మేలు దాటిపోవునని మరచిపోవద్దు. దేవుని వాక్యమునకే భయపడుడి గాని మనుష్యులయొక్క మాటలకు, బెదిరింపులకు భయపడకుడి. మరియు దేవునికి భయపడుడి గాని మనుష్యులకు భయపడవద్దు. “ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడిగాని ఆత్మను, దేహమునుకూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి” (మత్తయి. 10:28; లూకా. 12:4-5). ఇది సత్యమని మీ మనస్సులో తోచినప్పుడు, బహిరంగముగ అవలంభించుటకు భయపడకుడి. ఏమైననుసరే అవలంభించండి. దైవాత్మ మీకు సహాయము చేయునుగాక!

మీ మట్టుకు మీరుకూడ ఈ సత్యమునుగూర్చి పరీక్షిస్తూ, ప్రభువునడిగి ఉత్తమమైనదని మీకుతోస్తే వెంటనే అవలంభించండి. మనము చేదస్తములతోను, క్రొత్త సంగతులు నేర్చుకొనుటకు ఇష్టపడని అజ్ఞానముతోను పోరాడవలెను. సత్యముకొరకు పోరాడుట నేర్చుకొనుడి. Fight for the right అని ఇంగ్లీషువారు అనుచున్నారు గదా! అభయాని అనగా అర్ధమేమియో ఆలోచించండి.

ప్రియ క్రైస్తవులారా! సంఘస్తులారా! సర్వ స్వతంత్రులారా! మీరు ధైర్యము తెచ్చుకొనండి. మీ సర్వస్వతంత్రతను వాడుకొనండి. ఈ ఏడు సిద్ధాంతముల సంగతి మాకు బైబిలులో ఉన్నదున్నట్లుగా బాగా వివరింపవలసినదని, మిషను ఉద్యోగస్తులను అడిగి, వారు చెప్పే వరకు గట్టి పట్టుపట్టండి. ఇదివరకు ఈ సిద్ధాంతములను గురించి మేము నేర్చుకొనలేదని వారంటే, సరే ఇప్పుడైన నేర్చుకొని

మాకు చెప్పండి అని సలహా ఇవ్వండి. మాకు చెప్పడము మీ ఉద్యోగ విధులలో ఒక విధి గనుక ఇదివరకు మీరు చెప్పుచున్న సంగతులు ప్రస్తుతము కనిపెట్టి, ఈ సంగతులు కొన్నాళ్లు బోధించండని వేడుకొనండి. ఏమి బోధించవలెనని మీరు ఏర్పాటు చేసికొన్నారో అది బోధించుట మాత్రమే మీ విధికాదుగాని; సంఘస్తులు బోధించవలసినదని ఏది కోరుదురో అదికూడ బోధించడము మీ విధియైయున్నదని తెలిసికొనుడని వారికి జ్ఞాపకము చేయండి. ఎప్పటికప్పటికే క్రొత్త క్రొత్త సంగతులు నేర్చుకొను ఆసక్తి మీలో వృద్ధిపొందునుగాక!

మా బోధలు విని ఆనందించేవారు కొందరు; అవలంభించే వారు కొందరు; అవలంభించి వెనుకకుపోయేవారు కొందరు; అవలంభించి అవలంభించనివారు కొందరు, దూషించే వారు కొందరు, అబద్ధబోధ అనేవారు కొందరు, ఏమి తోచడము లేదనేవారు కొందరు : ఈ మా బోధలు వాక్యానుసారముగా ఉన్నవి గనుక అవలంభించేవారు లేకపోయినను, మెచ్చుకొనేవారు లేకపోయినను; మేము నిరాశపడముగాని అట్టి వారిని గురించి మేము విచారపడుచున్నాము.

దేవుని సమ్మతిలేకుండమేమేమియు చేయదలంచుకొనలేదు, చేయడములేదు.

చదువరులందరకు శుభము కలుగునుగాక! మరనాత.

2 సెప్టెంబరు 1937 ఇట్లు మీ విధేయుడు

షారోను గృహము **కె. విజయరత్నము**

రాజమండ్రి స్వతంత్ర సువార్త ప్రచారకుడు.

## స్ట్రాకు దొరగారికి వ్రాసిన ఉత్తరం నకలు

To

The Rev. ROY STROCK, M.A. D.D.,

President, The A.E.L.C., Guntur.

An humble representation of K. VIJAYARATNAM, Sharon House, Near Sanitorium,, RAJAHMUNDRY.

Most Respected Sir,

I Shall be greatly grateful if you kindly allow me to send you the following few lines for your patient perusal and just consideration.

I beg to mention that I underwent Bible training at Luthergiri under my spiritual father Dr. E. Neudoerffer in 1931 and learned many helpful things and am thankful to him and Mrs. Neudoerffer, who treated me as their son. I opened a School at Venkatapuram (near Sanitorium) and did some work. Afterwards I worked as an evangelist in Korukonda field. I put up with Father M. Devadas during that time and attended his prayer meetings the members of which were from our town congregation. One day we all asked him why he never mentioned the Baptism of the Holy Spirit in his

teaching. He replied that he did not teach it because it is not found in our Lutheran doctrine. We questioned him whether it is in the Bible. 'Yes he said, We then requested him to explain it fully. He did so. We put it in practice and found it very useful. Miss. Blair asked Father Devadas to discontinue the meetings. He did so at once. After I learned these it so happened that I had to become an independent evangelist and preached the plan of salvation to Non-Christians and conducted revival meetings to Christians who invited me. My subjects are:

1. An Explanation of the Ten Commandments. 2. Full surrender. 3. Prayer life. 4. Bible study. 5. The plan of salvation. 6. The Baptism of the Holy ghost. The gift of tongues and Visionary life. 7. The Divine healing. 8. the nearness of our Lord's coming. 9. Outlines of the Book of Revelation. When I prayed for the sick, our Lord healed many. He cast out devils. Some repented and asked for Baptism. I visited Cocanada and Narsapur also where Baptist Mission is. I always had successful meetings wherever I went. Praise the Lord. Dr. Neudoerffer taught us in his Class:- "Fear no man, find God's Will. Do what ever He tells you to do" I

am following his teaching. When I had religious meetings devil also entered- Where God builds His temple there the devil also builds his. But I was the conqueror. I did everything in His Name for His Glory. Oppositions came from all sides, but I stood for the truth. I heartily thank you missionaries who showed us the way of Salvation and request you to introduce the following into our mission, so that all may be benefited by them. I make this request as I am loyal to the Church to whom I owe much.

1. The Baptism of the Holy Ghost Acts. 2:39 says that the promise is meant for all. 2. The gift of Speaking in tongues St. Paul wishes that all should speak in tongues, hence it is meant for all. (1Cor. 14:5). If God gives this gift to anyone in these days, no one should stop it (1 Cor. 14:39). We never taught the people that this gift brings salvation. One may think that this gift is not necessary to have as it is mentioned only in two chapters of the Bible (the Church rule that women are not allowed to speak in the Church is also mentioned only twice! To obey it, even the best inspired women are not allowed today to speak in Sunday service). The reason, that the gift of speaking in Tongues is men-

tioned last in the list of gifts is that it was given to believers last in order of gifts is that it was given to believers last in order historically. This gift is not more important that the Baptism of the Holy Ghost. Be filled with the spirit first and then you can get one of the gifts of the spirit. You can do us successful service in the Church if you are not endowed with any of his gifts. “And these signs shall follow them that believe” It is not written that these signs will destroy them. If you are a believer, you will be given a gift even if you do not pray for it even if you do not like to have it surely you will get one to complete your faith. How fine it would be if the students in theological seminary first receive the Baptism of the Holy Spirit and then enter into the service.

3. The Visionary life : Visionary life was also promised when the Baptism of the Holy Ghost was promised (Joel. 2:28).

4. The Divine healing : God is certainly doing miraculous work through our mission hospitals. No one can deny this, I wish that some of our Bible students should get up and help the sick with out medical aid, following Apostles method. I found that this is also very practical. We first preach the plan

of salvation and then explain the healing power of our Lord that the sick people may get faith and pray for them Many are being healed immediately.

5. The gift of casting out devils. The gift of healing and the gift of casting out the devils were first given to twelve disciples. Later on to seventy and lastly to all believers (Math. 10:1-18). (Luke 10:1-9; Mark 16:17-18). I have practised these two gifts. True, We are not among the twelve nor among the seventy; but we are indeed among the believers. We have every authority to use these gifts (Math. 10:1).

6. The nearness of our Lord's Coming. The return of the Jews to Palestine is one of the last signs of His Second Coming. So let us look for His Advent although we do not know the exact time of His appearance in the air.

7. Waiting upon God. It is very impolite to leave God's presence, right after our request is made, without waiting to; His reply. Pilate asked our Lord! What is truth? He went out, waiting for His answer. We should not do as Pilate did.

In last December we had our Convention at Rajahmundry to hear the experience of our mem-

bers in the above things. In October we requested our A.E.L.C. to call for us for an explanation of our movement; but have received no endorsement. In the beginning some of our members went to extremes and misused their gifts. So we the leaders jumped into various meetings to regulate them. We prefer standing before our former A.E.L.C. Meeting or Ministerium to give out our vivid interpretation of these seven topics, to appearing before Committee meetings.

I humbly request you and others to consider these seven subjects prayerfully ("Whatever the saith unto you do it." John. 2:5). I also beseech he to let our Board of Foreign Missions know of my request; after you ministers have spent enough time in His presence.

I remain,

2nd September 1937, Most respected Sir,

Rajahmundry. Your most obediently,

**K. VIJAYARATNAM**

Independent Preacher.

## న్యూఢార్ఫర్ గారికి నేను వ్రాసిన ఉత్తరం నఖలు:-

Dear Sir,

Our Lord commanded His disciples not to leave Jerusalem before they get the Spirit Baptism. Students in Theological Institutions should not leave their class room unless they have the Baptism of Holy Ghost. Covering up the course and counting the days attendance are not more important than receiving the Baptism of the spirit. Practice is more important than theory. If any of the students in Pastors class goes out without this, his congregation will be full of quarrels, disorders and failures in work. There will be no increase of Spiritual life, Pastors will not be accepted by his congregation. Method of teaching is to be changed. I speak out of my Luthergiri experience.

Yours in His service,

**K. VIJAYARATNAM,**

Independent Preacher.

Bible Mission HQ Guntur

# అభయోని

## (APOLOGETIC)

గ్రంథకర్త

## యం. దేవదాసు అయ్యగారు

గుంటూరు - 2025 చందా : 3-00

Bible Mission HQ Guntur

| | | | | |
|---|---|---|---|---|
| మొదటి | ముద్రణ | 1999 | ప్రతులు | 1000 |
| రెండవ | ముద్రణ | 2011 | ప్రతులు | 2000 |
| మూడవ | ముద్రణ | 2014 | ప్రతులు | 3000 |
| నాల్గవ | ముద్రణ | 2018 | ప్రతులు | 3000 |
| ఐదవ | ముద్రణ | 2021 | ప్రతులు | 3000 |
| ఆరవ | ముద్రణ | 2024 | ప్రతులు | 2000 |
| ఏడవ | ముద్రణ | 2025 | ప్రతులు | 2000 |
| ఎనిమిదవ | ముద్రణ | 2026 | ప్రతులు | 2000 |


ఇది దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బైలుపరచిన

# బైబిలు మిషను ప్రచురణ

ముద్రణ :

బైబిలు మిషను ప్రెస్, పెదకాకాని, గుంటూరు - 522 509.

ఫోన్ : 9949121777.

Bible Mission HQ Guntur

# ప్రశంస

ప్రభువునందు ప్రియులారా! త్వరగా రానైయున్న ప్రభువు నామమున మీకు శుభములు కలుగునుగాక.

**అభయాని** అనగా హానిలేని యుద్ధము అని అర్ధము. ఈ గ్రంథములో ప్రాముఖ్యమైన ఏడు సిద్ధాంతములు గలవు. ఇవి దైవగ్రంథములో గలవు. దైవజనుడైన యం. దేవదాసు అయ్యగారు 1934 నుండి 37 సంవత్సరములలో వాక్యానుసారమైన బోధలను బోధించిరి. ఆ బోధలన్నిటిని గ్రంథరూపములోనికి తీసికొనివచ్చి కీ॥శే॥ శ్రీ. కె. విజయరత్నముగారు 1937 సెప్టెంబరు 2వ తేదీని రాజమండ్రిలో అచ్చువేయించినారు. ఈ గ్రంథములోని విషయములను లూథరన్ సంఘ సిద్ధాంతములలో చేర్చవలసినదిగా కోరిన నివేదిక ఈ గ్రంథములో కలదు. సంఘ సభ్యులకు, గురువులకు, మిషనెరీలకు, మిషను అధికారులకు, ప్రెసిడెంటుగారికి, అమెరికాలోని తల్లి సంఘమునకు ఈ గ్రంథము ద్వారానే, వారికి వారికి కల్గిన వాదోపవాదములకు ఇచ్చిన సమాధానములు వృత్తాంతములు ఇందు కలవు.

1937 సంవత్సరములో ప్రచురింపబడిన ఈ గ్రంథమును తిరిగి కీ॥శే॥ రెవ. పి. భూషణంగారు, ఎడిటరు- బైబిలుమహిమ విజయవాడ అచ్చువేయించినారు.

దేవుడు తన మహిమకొరకును అనేకుల ఉపయోగము కొరకును ఈ గ్రంథమును దీవించునుగాక!

**బేతేలు గృహము,**
**రైలుపేట, గుంటూరు**
**అక్టోబర్ 2026**

**ఇట్లు ప్రభువునందలి**
**రెవ. జె. శామ్యేల్ కిరణ్**
**ప్రసిడెంటు, బైబిలుమిషను.**

Bible Mission HQ Guntur

# దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి

# బైలుపరచిన బైబిలు మిషను

బైబిలు మిషను భక్తులు స్థాపించిన మిషనుకాదు. దేవుడే స్వయముగా బయలుపరచిన మిషను.

లోకరక్షకుడైన క్రీస్తుప్రభువు నామము ధరించియున్న వారలారా! మీకు శుభములు కలుగునుగాక.

ఇందులో సమకూర్చిన ప్రతిదియు మీ నిష్కళంక పరిశీలన కాధీనమైయున్నది. ప్రార్థనపూర్వకముగా ఆలోచించండి.

1. క్రైస్తవమత సంఘమిషనులు:– దేవుడు ఒక్కడేయనియు, ఆయనను గూర్చిన వర్తమానముగల బైబిలు అను దైవగ్రంథమొక్కటేయనియు, యేసుక్రీస్తుయను లోక రక్షకుడు ఒక్కడేయనియు, ఆయన స్థాపించిన క్రైస్తవ సంఘమను మతము ఒక్కటేయనియు, నమ్మి బోధించుచున్న క్రైస్తవ సంఘమెందుకు ఇన్ని మిషనులుగా చీలిపోయినదను ప్రశ్న అందరును అడిగి తెలిసికొనవలసినదే.

మతగ్రంథమునుబట్టిగాక, గ్రంథాంశములనుబట్టి అభిప్రాయ బేధములు కలిగినందువలన ఇట్టి శాఖలు (మిషనులు) ఏర్పడవలసి వచ్చెను. చీలికలు దేవునిబట్టి కలుగలేదు. అయినను శాఖలవలన మతమనేకచోట్ల వ్యాపించుచున్నది. ఎప్పటికైనను అన్ని మిషనులవారు ఏకాభిప్రాయమునకు రావలసినవారై యున్నారు. అట్టిది తరచుగా కూడుకొను అన్ని మిషనుల ఐక్య సమావేశమువలన కొంతవరకు జరుగును. అన్ని మిషనుల

Bible Mission HQ Guntur

వారును ఏకీభవించి, దేవునిని ప్రార్థించి జవాబు పొందిన యెడల క్రైస్తవమత శాఖలు అంతర్ధానమగును.

**2. క్రొత్త మిషను:–** ఇన్ని మిషనులుండగాను; ఒక మిషను మరియొక మిషనుకు విరోధముగా తర్కించుచుండగాను, ఇటువంటి విషయములు ఇతర మతస్థులకు అడ్డుబండయై నిలిచియుండగాను; రాజమండ్రిలో **"బైబిలు మిషను"** అను నామముతో యొక క్రొత్త మిషనెందుకు బయలుదేరవలెను? అనునటువంటి ప్రశ్నకూడ సామాన్య జ్ఞానవంతులు సహితము వేయవలసిన ప్రశ్నయైయున్నది. అన్ని మిషనులువారు, వందలాది సంవత్సరములుగా పనిచేయుచున్నారు. అయినను, క్రీస్తు సందేశమన్ని ప్రదేశములకు అందలేదు గనుక క్రొత్త మిషను అవసరము.

**3. బైబిలు మిషను ఎటువంటి మిషను కాదనగా:–** 1. మిషనెరీలను ఎదిరించు మిషనుకాదు. 2. మిషనులకు వ్యతిరేకముగ పనిచేయు మిషనుకాదు (అనగా పోటీ మిషనుకాదు). 3. ఇతర మిషనులను దూషించు మిషనుకాదు. 4. **ఇతర మిషను వారలారా! మాలోనికి వచ్చిన మీకు రక్షణ, రాకడ. రానియెడల రక్షణ, రాకడ భాగ్యము లేదని భయపెట్టు మిషనుకాదు.** 5. ఎవరినుండైనను చందాలను బలవంతముగా వసూలు చేయు మిషనుకాదు, వస్తు రూపముగా నైనను, కానుకల నడుగు మిషనుకాదు. 6. ఒకరు వెళ్ళిపొమ్మనుటయే కారణముగా లేక మిషగా (సాకు) చూపించు మిషనుకాదు. 7. ఒత్తిడిగల్గి లూథరన్ మిషనులోనుండి వచ్చివేసిన మిషనుకాదు. 8. జ్ఞానమునుగాని, భక్తినిగాని, సమర్థతను గాని వెల్లడించుకొనుటకై వెడలిన మిషనుకాదు.

**4. బైబిలు మిషను ఎటువంటి మిషను–** ఎ) మీ బోధలు మాకు నచ్చినవి. ప్రార్ధన చేసికొన్నాము, మమ్ములను చేర్చుకొనండని అడుగు ప్రతివారిని చేర్చుకొనునట్టి మిషను. బి) బైబిలు మిషనులో చేరిన తరువాత 'నాకిష్టములేదు' అను ప్రతివారిని వెళ్ళనిచ్చునట్టి మిషను (అనేక మిషనులున్నవి గనుక ప్రతి విశ్వాసి ఏదోయొక మిషనుకు హత్తియుండుట క్షేమము). సి) కోరుకొనునట్టి క్రైస్తవులకు సహితము బోధలు వినుపించునట్టి మిషను. డి) బేధాభిప్రాయములు లేచినప్పుడు, ప్రభువు స్వరముతో జవాబిచ్చువరకు ప్రార్ధనలో కనిపెట్టునట్టి మిషను. ఇ) ఇతరులను చందాలు అడుగకపోయినను, అక్కరలు దేవునికి తెలిపి సహాయము పొందునట్టి మిషను. ఎఫ్) రిపోర్టు అనునది చరిత్ర గనుక దానిలో అక్కర్లు ఉదహరించుచు, ప్రార్ధన సహాయము పొందునట్టి మిషను. జి) కోరని క్రైస్తవులకు కూడ పరీక్షార్ధమై బోధలు వినిపించునట్టి మిషను. హెచ్) తప్పులు పట్టినవారిని, ఉభయపక్షములు విచారింపనివారిని, లేనిపోనివాటిని కల్పించువారిని, దూషించు వారిని, మమ్మును చేరనియ్యని వారిని, మా సేవను ఆటంకపరచువారిని, ముఖ్యముగా మమ్ములను గురించి దేవుని నడిగి తెలిసికొననివారిని, మాలో కొందరి బలహీనతలను ఒక వంకగా చేసికొని మిషనంతయు వాక్య విరుద్ధమైనదని తీర్మానించుకొనువారిని, మా ఎదుట మంచిగా మాట్లాడి, చాటున వేరుగా మాట్లాడుకొనువారినేమియనక ఆలాగు సహించు కొనునట్టి వారి నిమిత్తమై దైవ ప్రార్ధన చేయునట్టి మిషను.